www.prajasakti.com

# ప్రజాశక్తి

ఆదివారం 15 డిసెంబర్ 2024 | 5 | పశ్చిమ గోదావరి

## నేడు 2కె రన్ : మంత్రి నిమ్మల

**పాలకొల్లు :** ఆడపిల్లలను రక్షిద్దాం, భ్రూణ హత్యలను నిర్మూలిద్దాం, మహిళలపై జరిగే దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికడదామనే నినాదంతో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ 2014 నుంచి ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు ఏళ్లకు ఒకసారి 2 కె రన్ 'సేవ్ ద గర్ల్ చైల్డ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేలాది మంది ఆడపిల్లలతో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎపి టూరిజం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆమ్రపాలి, సినీ గాయకురాలు మధుప్రియ, బ్రహ్మముడి సీరియల్ నటి దీపిక రంగరాజన్, గాయకురాలు చిత్రలేఖ, సినీ ఫేం బ్యాక్ సింగర్ బేబీ వేద, వర్కీస్ ముఖ్యులు పాల్గొంటున్నారు. వీరి మంచి సందేశంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# స్వతంత్ర, వర్గ పోరాటాలను.. విస్తృతం చేయాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు

### అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జిల్లా ప్రతినిధుల సభ ప్రారంభం

మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు

**ప్రజాశక్తి - బుట్టాయగూడెం**

జిల్లాలో స్వతంత్ర, వర్గ పోరాటాలను విస్తృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం ఏలూరు జిల్లా 26వ మహాసభ ప్రారంభం సందర్భంగా తొలిరోజు శుక్రవారం భారీ ప్రదర్శన, భహిరంగ సభ నిర్వహించిన సంగతి తెలిసిందే. శనివారం రెండో రోజు ప్రతినిధుల సభ అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రారంభమైంది. తొలుత పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం మహాసభ అధ్యక్ష వర్గం తీర్మానాల కమిటీ, మినిట్స్ కమిటీ, అర్హతల కమిటీలను ఎన్నుకుంది. తెల్లం రామకృష్ణ, డివిఎస్ ప్రసాద్, కె.శ్రీనివాస్, ఎం.జీవరత్నం, ఎన్.పద్మావతి అధ్యక్ష వర్గంగా ప్రారంభమైన సభలో సంతాప తీర్మానాన్ని గుడిపాటి నరసింహారావు ప్రవేశపెట్టారు. సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, జిల్లా సీనియర్ నాయకులు మాజీ ఎంఎల్‌సి ఆర్.సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) తదితర నాయకులు, కార్యకర్తలకు మహాసభ ఘనంగా నివాళులర్పించింది. నేతల ఫొటోలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, మంతెన సీతారాం, జిల్లా నేతలు పూల మాలలు వేసి జోహార్లర్పించారు. అనంతరం వి.ఉమా మహేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమానికి అత్యంత ప్రాధాన్యత, ఘన చరిత్ర ఉందని ఏజెన్సీలో భూపోరాటాలు ఇతర ప్రాంతాల్లో కార్మికులు, ప్రజా సమస్యలపై పోరాటాలలో ఎన్నో విజయాలు సాధించిన ఘనత ఉందన్నారు. జిల్లాలో స్వాతంత్ర్యోద్యమంలో నిబద్ధతతో ఉద్యమం చేసి ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం కమ్యూనిస్టులకే సాధ్యమైందన్నారు. సమాజానికి కమ్యూనిస్టుల అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2047 విజన్ అంటూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి అంటూ శక్తి, సంపద, సామ్రాజ్యవృద్ధి అంటూ నిత్యం కార్పొరేట్ జపం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, నాణ్యమైన విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి ఎన్నికైన నాటి నుంచి ప్రజలపై భారాలు మోపడం, మోసగించడం చంద్రబాబుకు పరిపాటిగా మారిందన్నారు. గత ప్రభుత్వం అదాని కంపెనీలతో చేసుకున్న అక్రమ, అవినీతి ఒప్పందాలను కూటమి ప్రభుత్వం ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో 2000లో ఇదే చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా వామపక్షాలు సమరశీల పోరాటం సాగించాయని, ఆ సందర్భంలో బషీర్‌బాగ్‌లో జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారని గుర్తు చేశారు. ఫలితంగా తరువాత చంద్రబాబు పదేళ్ళ అధికారానికి దూరమయ్యారని తెలిపారు. ప్రస్తుతం ట్రూఅప్, సర్ ఛార్జి తదితరాల పేరుతో వేస్తున్న విద్యుత్ భారాలను తక్షణం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో విద్యుత్ ఉద్యమం ఉధృతం చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ మహాసభల్లో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. ఈ కాలంలో ఏజెన్సీలో భూ ఉద్యమం విస్తరించడంతో పాటు నిర్వాసితుల సమస్యలపై నికరంగా పోరాడే ఏకైక పార్టీ సిపిఎంగా

మహాసభ ప్రారంభం సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న గుత్తికొండ కృష్ణారావు

గుర్తింపు పొందామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వాన జిల్లా మీదుగా సాగిన పోలవరం పోరుకేక పాదయాత్ర నిర్వాసితులను కదిలించిందని తెలిపారు. మైదాన ప్రాంతంలో ఎర్రకాల్వ ముంపు బాధితులు, దోసపాడులో అసైన్డ్ భూముల పోరాటం ఉధృతంగా సాగుతోందన్నారు. ఉపాధి హామీ ధాన్యం బకాయిలు, రైతాంగ సమస్యలపై పోరాటాలు సాగించడంతో పాటు మంచి ఫలితాలు సాధించామన్నారు. ఏజెన్సీలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటుకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నామని, దీంతో ప్రభుత్వం పునరాలోచనలో పడిందని తెలిపారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సిపిఎం శ్రేణులన్నీ ప్రజలతో మరింత మమేకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ నివేదికపై మండలాలు, రంగాల వారీగా ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు, మొదలు నాగమణి, జె.రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా.. గోపీమూర్తి ప్రమాణస్వీకారం

### మంత్రి నారా లోకేష్ అభినందనలు

**ప్రజాశక్తి - భీమవరం**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన బొర్రా గోపీమూర్తి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు వెలగపూడిలోని రాష్ట్ర అసెంబ్లీ భవన ప్రాంగణంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బొర్రా గోపీమూర్తికి మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపి, శాసన మండలికి సంబంధించిన నియమ, నిబంధనలు, కార్యకలాపాల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఎంఎల్‌సి గోపీమూర్తి భార్య క్రాంతిరేఖ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి రామభద్రం, కోశాధికారి పట్టాభి రామయ్య, ఉపాధ్యాయ నేతలు త్రిమూర్తులు, రమణరాజు, నరసింహయ్య, నాగబాబు, సుభాషిని, శివరామరాజు, శేఖర్, సూర్య కుమార్, అబ్రహం, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సిగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తున్న గోపీమూర్తి

**గోపీమూర్తికి నారా లోకేష్ అభినందనలు..**

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంఎల్‌సి గోపీమూర్తికి అభినందనలు తెలిపారు. వెలగంపూడిలో ఎంఎల్‌సిగా ప్రమాణం స్వీకారం చేసిన అనంతరం గోపీమూర్తికి నారా లోకేష్ ఫోన్ చేసి అభినందించారు. కంగ్రాట్యులేషన్స్ చెప్పి మీలాగే ఎంఎల్‌సిగా శాసనమండలం నుంచి నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని నారా లోకేష్ వ్యాఖ్యానించారని ఎంఎల్‌సి గోపీ మూర్తి తెలిపారు.

# విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని నిరసనలు

**ప్రజాశక్తి - పోడూరు**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ట్రూఅప్ ఛార్జీల పేరుతో పెంచిన విద్యుత్ ధరలు ప్రజలకు భారంగా మారాయని సిపిఎం పోడూరు మండల కార్యదర్శి కాకర వెంకటేశ్వర్లు అన్నారు. పోడూరు సొసైటీ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించి, కరెంట్ బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు విపరీతంగా పెంచిందన్నారు. పెంచిన భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పిల్లి ప్రసాద్, బొంతు శ్రీను, జి.సూర్యారావు, టి.లక్ష్మణరావు, మీసాల గణపతి, ఎం.శ్రీనివాసరావు, జి.హనుమంతరావు, బండి రమేష్, మామిడిశెట్టి త్రిమూర్తులు పాల్గొన్నారు.

**యలమంచిలి :** పెంచిన కరెంటు ఛార్జీలు వెంటనే తగ్గించాలని కోరుతూ యలమంచిలి శివాలయంపేట, కాపుల పాలెం, చించినాడ అరుంధతీపేట వద్ద సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి జార్జి, సిపిఎం సీనియర్ నేత దేవ సుధాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ప్రజలపై భారం మోపడం అన్యాయమన్నారు. కార్యక్రమాల్లో నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, తెన్నేటి స్టాలిన్, పల్లేరు వెంకటస్వామి, ముస్కూడి విజయకుమార్, ఆకుమర్తి పద్మరాజు, ముస్కూడి జయశ్రీ, శెట్టిమి నాగమణి పాల్గొన్నారు.

**ఉండి :** ట్రూఅఫ్ ఛార్జీల పేరుతో పేరుతో ప్రజలపై వేసిన భారాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా నాయకులు ధనికొండ శ్రీనివాస్ మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై చార్జీల పేరుతో

ఉండి : విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న నేతలు

రూ.17 వేల కోట్ల భారం మోపడం దారుణం అన్నారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. అనంతరం విద్యుత్ బిల్లులను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరవల్లి మాధవరావు, కొట్టాడ వెంకటేశ్వరరావు, మోపిదేవి రాము, కాల్వ ఏసు, ఐ.నర్సింహస్వామి, కె.రాంబాబు, జి.పెద్దిరాజు, ఆర్.వెంకటేశ్వరరావు, రమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ఆకివీడు :** ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్ బారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆకివీడు 13వ వార్డు శ్రీనగర్ శాఖా కార్యదర్శి పెంకి అప్పారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గౌతమ్ అదానితో చేసుకున్న సౌర విద్యుత్ తదితర ఒప్పందాలను వెంటనే రద్దు చేసుకోవాలన్నారు. 13, 14వ వార్డు 2వ శాఖ, 15వ వార్డు 6వ మహిళా శాఖ ఆధ్వర్యంలో కరెంటు బిల్లులను దహనం చేస్తూ నిరసన తెలిపారు.

**పాలకోడేరు :** కూటమి ప్రభుత్వం ప్రజలపై వేసిన విద్యుత్ భారాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి శేషాపు అశ్రియ డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలను నిరసిస్తూ శృంగవృక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులను దహనం చేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశ్రియ మాట్లాడుతూ సర్దుబాటు, ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచడం దుర్మార్గమన్నారు. తాము అధికారంలోకొస్తే ఛార్జీలు పెంచబోమని చెప్పిన కూటమి ప్రభుత్వం ఛార్జీలను అడ్డగోలుగా పెంచడం ఎంతవరకూ సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, సుబ్బారావు, చిన్న, శ్రీరాములు, జ్యోతి పాల్గొన్నారు.

# ఏకపక్షంగా సాగునీటి ఎన్నికలు

చాట్రాయి మండలం బూరుగుగూడెంలో ఘర్షణ, ఎన్నిక వాయిదా

పోలవరం కొత్త పట్టిసీమలో ఎన్ఒసి రగడతో వైసిపి నేతల నిరసన

మొగల్తూరు మండలం కాళీపట్నం, జగన్నాథపురంలో ఎన్నికలు బహిష్కరణ

ఏలూరు జిల్లా, పశ్చిమలోని అన్ని వాటర్ యూజర్స్ అసోసియేషన్లలోనూ కూటమి నేతలకే

17న వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు

**ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి**

రెండు జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏక పక్షంగా ముగిశాయి. శనివారం జరిగిన సాగునీటి సంఘాలకు సంబంధించిన వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రాదేశిక నియోజవర్గాల ఎన్నికల అన్నింటిలోనూ టిడిపి కూటమి నేతలే ఎన్నికయ్యారు. ఒకటి, రెండు చోట్ల వైసిపి నాయకులు పోటీకి సిద్ధమైన అధికార బలంతో కూటమి నేతలు సొంతం చేసుకోవడం, వాయిదా వేసిన పరిస్థితి నెలకొంది. ఇది అన్యాయమంటూ వైసిపి నాయకులు నిరసనలకు దిగినా పట్టించుకునే నాథుడే లేకుండాపోయాడు. అనేక వాయిదాల పర్వం కొనసాగిన అనంతరం ఎట్టకేలకు డిసెంబర్ 11వ తేదీన సాగునీటి సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఏలూరు జిల్లాలో మేజర్ 92, మైనర్ 251, మీడియం - 11 మొత్తం 354 వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు, పశ్చిమలో మేజర్ 98, మైనర్ 14 వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చారు. అందుకు సంబంధించి డిసెంబర్ 14వ తేదీ శనివారం ఉదయం నుంచి ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ సాగింది. రెండో శనివారం సెలవు కావడంతో, ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు స్కూళ్లలో ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలైంది. మేజర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు 12 మంది సభ్యులు, మైనర్ వాటర్ యూజర్స్‌కు ఆరుగురు సభ్యులను ఎన్నుకున్నారు.



ఎన్ఒసి ఇవ్వలేదంటూ కొత్తపట్టిసీమలో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

తొలుత వాటర్ యూజర్స్ అసోసియేషన్ సభ్యుల ఎన్నికను పూర్తిచేసి, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికలు కొనసాగాయి. సాగునీటి సంఘాల ఎన్నికల్లో పోటీ చేయబోమని వైసిపి చెప్పడంతో ఏలూరు జిల్లాలో రెండు చోట్ల మినహా ఎక్కడా పోటీ అనేది లేకుండా పోయింది. దీంతో ఏకపక్షంగానే సభ్యుల ఎన్నిక జరిగింది. కొన్నిచోట్ల టిడిపి, జనసేన మధ్య పోటీ నెలకొనడంతో ఐదేళ్ల పదవీకాలంలో మూడేళ్లు టిడిపి, రెండేళ్లు జనసేన నాయకులు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ పదవులను పంచుకున్న పరిస్థితి కొనసాగింది. సాగునీటి సంఘాల ఎన్నికలను ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల సమక్షంలో కొనసాగాయి. అందుకు సంబంధించిన బాధ్యతలను ముందుగానే అధికారులకు అప్పగించారు. ఏకపక్షంగా ఎన్నికలు కొనసాగడం గ్రామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పలుచోట్ల పోటీచేసే అవకాశం ఉన్నప్పటికీ వైసిపి నాయకులు అధిష్టానం సూచన మేరకు వెనక్కి తగ్గినట్లు కనిపించింది. దీంతో అన్ని వాటర్ యూజర్ అసోసియేషన్ల పదవులు కూటమి నేతలకే దక్కాయి. ఈ నెల 17వ తేదీన ఏలూరు జిల్లాలో 14, పశ్చిమలో 14 వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నిలకు జరగనున్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రాజెక్టు కమిటీ ఎన్నికల తేదీని ప్రకటించనున్నారు.

**బూరుగుగూడెంలో ఎన్నిక వాయిదా, కొత్త పట్టిసీమలో రగడ..**

చాట్రాయి మండలం బూరుగుగూడెంలో సాగు నీటిసంఘం ఎన్నికల కేంద్రం వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొనడంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. శనివారం సాగునీటి సంఘం ఎన్నికలను అధికారులు సూరన్న చెరువు ఆయకట్టు ఆరు టీసీలు, బొల్లికుంట చెరువు ఆయకట్టు ఆరు టీసీలు సుబ్బన్న చెరువు ఆయకట్టు ఆరు మొత్తం 18 టీసీలకు ఎన్నికలు నిర్వహిస్తుండగా టిడిపి కూటమికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఓటర్ లిస్టులో పేర్లు తప్పుగా నమోదు చేశారని ఈ ఎన్నిక వాయిదా వేయాలంటూ ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. తాము గెలుస్తామన్న కోపంతో లేనిపోని ఫిర్యాదులతో ఎన్నికలను వాయిదా కోరుతున్నారటూ వైసిపి నాయకులు జోక్యం చేసుకోవడంతో కొద్దిసేపు ఇరు గ్రూపులు అరుపులు, కేకలతో స్వల్ప ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఇరు గ్రూపుల నాయకులు, కార్యకర్తలు పోలింగ్ కేంద్రంలోని ఎన్నికల అధికారుల వద్దకు నెట్టుకుంటూ వెళ్లి అధికారులపై గొడవకు దిగి నామినేషన్ పత్రాలను చించి వేయడంతో ఘర్షణ మరింత పెరిగింది. ఒక్కసారిగా మూకుమ్మడిగా వచ్చి నామినేషన్ పత్రాలు చించేసిన కారణంగా ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ అధికారంలో

బూరుగుగూడెంలో నామినేషన్ పత్రాలు చించేసిన వైనం

ఉన్నా కూడా ఓడిపోతామన్న భయంతో నామినేషన్ పత్రాలు చించి వేయడం ప్రజాస్వామ్యమా నిబంధనలను విరుద్ధమని, వారిపై చర్యలు తీసుకోవాలని యధావిధిగా ఎన్నికల జరపాలని సంబంధిత అధికారులను కోరారు. మరోపక్క పోలవరం మండలం కొత్తపట్టిసీమలో వైసిపి నాయకులు కావాలనే ఎన్ఒసి పత్రం ఇవ్వలేదంటూ స్థానిక వైసిపి నాయకుల నిరసనకు దిగారు. తాము అన్ని వాటర్ టాక్స్‌లు కట్టినప్పటికీ టిడిపి నాయకులకు ఇచ్చి, తమకు ఎన్ఒసి ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు పోటీచేసే అవకాశం లేకపోవడంతో ఏకగ్రీవంగా కూటమి నేతలు గెలిచినట్లు ప్రకటించారు. మొగల్తూరు మండలం కాళీపట్నం, జగన్నాథపురంలో జమిందారీ భూములు రిజిస్ట్రేషన్ కాకపోవడాన్ని నిరసిస్తూ ఎన్నికలు బహిష్కరించిన పరిస్థితి నెలకొంది, కాళ్ల మండలంలో ఏడు టీసీలకు సంబంధించి నామినేషన్లు వేయకపోవడంతో ఎన్నిక జరగలేదు. వాయిదాపడిన, ఎన్నిక కాని వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు మరోసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పూర్తివివరాలు వచ్చిన తర్వాత ఖాళీలు ప్రకటిస్తామని అధికారులు చెబుతున్నారు.

# ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం :** జిల్లాలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. 26 నుంచి 28వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక క్యాంపుల్లో 6 సంవత్సరాల పిల్లలందరికీ కొత్త ఆధార్ కార్డు నమోదు, బయోమెట్రిక్ అప్డేట్, మెన్డేటరీ బయోమెట్రిక్ అప్డేట్లను చెప్పడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో మొత్తం 90 ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంపిడిఒలు, మున్సిపాలిటీ కమిషనర్లు అంగన్వాడీ కేంద్రాలవారీగా షెడ్యూల్ తయారు చేసి ఆధార్ క్యాంప్‌ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రూరల్ మండలాల వారీగా ఆచంట-2, ఆకివీడు-2, అత్తిలి-3, భీమవరం-6, యలమంచిలి-4, గణపవరం5, ఇరగవరం-3, కాళ్ల-4, మొగల్తూరు-4, నరసాపురం-3, పాలకొల్లు-4, పాలకోడేరు-3, పెంటపాడు-2, పెనుగొండ-3, పెనుమంత్ర-3, పోడూరు-4, తాడేపల్లిగూడెం-4, తణుకు-2, ఉండి-3, వీరవాసరం-4 గ్రామాలలో, పట్టణాల వారీగా భీమవరం-4, నరసాపురం-4, పాలకొల్లు-3, తాడేపల్లిగూడెం-3, తణుకు-6 వార్డులలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులను అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలందరూ సద్వినియోగం చేసుకొని, కొత్త ఆధార్ కార్డు నమోదులు, డేటా అప్డేట్ చేసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

# లోక్ అదాలత్‌తో సమయం, డబ్బు ఆదా

**తణుకు :** లోక్ అదాలత్‌లో కేసుల రాజీ వల్ల విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని ఛైర్మెన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ జిల్లా జడ్జి సత్యవతి అధ్యక్షతన జరిగింది. జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు 620 కేసులను రాజీ చేశారు. క్రిమినల్ కేసులు 73, సివిల్ కేసులు 19, బెంచ్ కోర్టు కేసులు 598, ప్రిలిటిగేషన్ కేసులు బ్యాంక్ 6 కేసులు, టెలిఫోన్ బకాయిలు 9 కేసులు రాజీ చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు పి.సాయిరామ్, ఎవి నాగరాజు, బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్ తాడి ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సూరంపూడి కామేష్ పాల్గొన్నారు.

**తాడేపల్లిగూడెం :** తాడేపల్లిగూడెం కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 767 కేసులు రాజీ అయినట్లు తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాష తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను నాలుగు బెంచ్‌లుగా నిర్వహించినట్లు జిల్లా జడ్జి సికిందర్ బాష తెలిపారు. మొదటి బెంచ్‌కు జుడిషియల్ మెంబర్‌గా షేక్ సికిందర్ బాష, అడ్వకేట్ మెంబర్‌గా వి.లక్ష్మీనారాయణ, రెండవ బెంచ్‌కు జ్యుడీషియల్ సభ్యులుగా ఎస్.సూర్యకిరణశ్రీ, అడ్వకేట్ మెంబర్‌గా ఇ.మోషే, మూడవ బెంచ్‌కు జ్యుడీషియల్ మెంబర్‌గా డి.అరుంధతి, అడ్వకేట్ మెంబర్‌గా బి.వెంకటేశ్వరరావు, నాలుగవ బెంచ్‌కు జ్యుడీషియల్ మెంబర్‌గా ఇ.అన్నామణి, అడ్వకేట్ మెంబర్‌గా ఎన్.స్వామి వ్యవహరించారు. ఈ అదాలత్‌లో క్రిమినల్ కేసులు 224, సివిల్ కేసులు 22, మోటార్ ప్రమాద బీమా కేసులు 7, బెంచ్ కోర్టు

నరసాపురంలో లోక్ అదాలత్

కేసులు 50, ఫ్రీ లిటిగేషన్ కేసులు 13, మొత్తం 767 కేసులు రాజీ అయినట్లు ఆయన తెలిపారు.

**పాలకొల్లు :** పాలకొల్లు కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) షేక్ జియాద్దీన్ తెలిపారు. ఈ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, బెంచ్ కేసులు మొత్తం 213 కేసులు రాజీ చేశారు. ఇందులో ఐపిసి కేసులు-90, ఎక్సైజ్ కేసులు-32, ప్రామిసరీ నోట్ కేసులు-33, ఎగ్జిక్యూషన్ పిటిషన్ కేసులు-3, ఫైనల్ డిక్రీ కేసు-1, చెక్కు బౌన్స్ కేసులు-3, మనోవర్తి కేసులు-3, పర్మినెంట్ ఇంజంక్షన్ కేసు-1, బెంచ్ కోర్ట్ కేసులు-47, వున్నాయి. అంతేగాక, కక్షిదారులకు మొత్తం రూ.60,90 వేలు పరిహారాన్ని అందజేశారు. ఈ అదాలత్‌లో అడ్వకేట్ మెంబెర్ జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, అడ్వకేట్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది చంటి, పాల్గొన్నారు.

**నరసాపురం:** స్థానిక కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 437 కేసులు పరిష్కరించినట్లు నరసాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయ దుర్గ తెలిపారు. ప్రింటింగ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రభావం వల్లనే ఆయా కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు రాజీ చేయడం జరిగిందన్నారు. మోటార్ వాహన ప్రమాద బీమా కేసులు ఇంతకుముందులా జిల్లా కోర్టుకి వెళ్లకుండా ఇక్కడ నుంచే మైక్రోసాఫ్ట్ టీమ్ యాప్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో మాట్లాడి రాజీ చేసుకోవడం విశేషమన్నారు. ప్యానల్ లాయర్స్ పారా లీగల్ వాలంటీర్లు, మీడియా సహకరించడం వల్లనే ఈసారి ఎక్కువ కేసులు రాజీ చేసినట్లు తెలిపారు. ఈ అదాలత్‌లో సివిల్ కేసులు 23, ఎంవి ఒపి కేసులు-1, కుటుంబ తగాదాలు-5 నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, యలమంచిలి పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన క్రిమినల్ కేసులు 65, ఎక్సైజ్ కేసులు 35, చెక్ బౌన్స్ కేసులు-12, బిఎస్ఎన్ఎల్-2 కేసులు, బరోడా బ్యాంక్ కేసులు-1, బెంచ్ కోర్ట్ కేసులు 293 మొత్తం 437 కేసులను ఉభయ పార్టీల కోరిక మేరకు రాజీ చేసినట్లు 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.విజయ దుర్గ తెలిపారు. బెంచ్ అధికారులుగా న్యాయమూర్తులు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) జి.గంగ రాజు, అదనపు సివిల్ జడ్జి, కె.శ్రీనివాస్, సభ్యులుగా బి.ప్రగతి, కె.స్వర్ణ, జి.సత్యనారాయణ, బెంచ్ సభ్యులుగా వ్యవహరించారు. డిఎస్‌పి శ్రీవేద, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. మొత్తం కోటి ముప్పై లక్షల ఎనభై వేల రూపాయలకు అవార్డులను జారీ చేసినట్లు 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి తెలిపారు.

# టిడిపిలో చేరిన శివాజీ రాజు

**పాలకోడేరు :** గొరగనముడి సర్పంచి గొట్టుముక్కల వెంకట శివరామరాజు(శివాజీ రాజు) శనివారం టిడిపిలో చేరారు. పెద్ద అమిరం టిడిపి కార్యాలయంలో ఉండి ఎంఎల్ఎ, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు శివాజీ రాజుకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్ఎ రఘురాంకృష్ణంరాజు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయం, ఆక్వా రైతులకు అండగా నిలబడ్డారని అన్నారు. రఘురామకృష్ణంరాజు సారథ్యంలో టిడిపిలోకి చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గొరగనముడి అభివృద్ధికి సహకరించాలని సర్పంచి శివాజీ రాజు కోరారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ గ్రామాభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంఎల్ఎను కలిసిన వారిలో టిడిపి సీనియర్ నేతలు డాక్టర్ వేణుగోపాల్ రాజు, కెఎస్ఎన్.వర్మ, పాలకోడేరు మండల ప్రధాన కార్యదర్శి ఇల్లా చిన్న సత్యనారాయణ (పండు), మండల రైతు ప్రధాన కార్యదర్శి దేనబోయిన వెంకటేశ్వర్లు, నియోజవర్గ టిఎన్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లా గోపీచంద్, టిడిపి సీనియర్ నాయకుడు తమ్మిశెట్టి చక్రదర్ రావు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి పంపన లక్ష్మణ్, కడలి వీరస్వామి, యూనిట్ ఇన్‌ఛార్జి గోడి పెద్దరాజు ఉన్నారు.



శివాజీ రాజుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ

## తడి, పొడి చెత్త వేరు చేయాలి

**ఆర్‌డిఒ దాసిరాజు**

మాట్లాడుతున్న ఆర్‌డిఒ దాసిరాజు

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణ ప్రజలు చెత్తను తడి, పొడిగా వేరు చేసి రెండు డబ్బాలను శానిటరీ సిబ్బందికి ఇవ్వాలని నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు కోరారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కమిషనర్ అంజయ్యతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇచ్చిన సూచనలు, సలహాలకు అనుగుణంగా పట్టణ ప్రజలంతా నడుచుకోవాల్సిందేనన్నారు. చెత్తను ఒకే డబ్బాలో వేసి ఇస్తే దాన్ని శానిటరీ సిబ్బంది స్వీకరించరన్నారు. మున్సిపల్ సిబ్బంది కఠినంగా అమలు చేస్తున్నారని, అవసరమైతే జరిమానా విధిస్తారన్నారు. సేకరించిన తడిచెత్త డంపింగ్ యార్డులో వేర్వేరుగా వేయడం జరుగుతుందన్నారు. అప్పుడే పట్టణంలో కొంతమేర కాలుష్యాన్ని నియంత్రించగలుగుతామన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు పురపాలక అధికారులు, సిబ్బంది ఇంటింటా ప్రచారాలు కూడా నిర్వహిస్తున్నారన్నారు.

## అర్ధవరంలో బోధ వ్యాధిపై సర్వే

ప్రజాశక్తి - గణపవరం



బోధ వ్యాధిపై సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

మండలంలోని అర్ధవరం ఎస్‌సి ఏరియాలో శనివారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బోధ వ్యాధిపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిహెచ్‌సి డాక్టర్ సంతోష్, పి.కిరణ్మయి మాట్లాడుతూ బోధ వ్యాధి మనిషి మరణానికి దారి తీయక పోయినప్పటికీ వ్యాధి వల్ల కలిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. వ్యాధి నివారణ లేదని అన్నారు. వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యాధి వల్ల కలిగే వాపుల వల్ల పనులు చేసుకోలేక, బోధ వ్యాధి కలిగినవారిపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇళ్ల పరిసరాల్లో పరిశుభ్రత పాటించి, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు ఇంటిలోకి రాకుండా దోమతెరలు వాడాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇళ్ల వద్ద డ్రై డే పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ విల్సన్ బాబు, దివ్యభారతి, హెల్త్ అసిస్టెంట్ ఎం.సుందర మోహన్, జి.శ్రీనివాస్, ఎఎన్ఎం ఎల్లె లక్ష్మీకాంతం, టి.అఖిల, ఆశాలు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి పాటల పోటీలు

ప్రజాశక్తి - ఆకివీడు

రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు లలిత కళా సాంస్కృతిక సంస్థ సరిగమ సంగీత పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ ఆదివారం జరగనున్నాయి. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు ఈ పోటీలు ప్రారంభమవుతాయి. నిర్వాహకులు తెలిపిన సమాచారం ప్రకారం ఉదయం మొదటగా ప్రాక్టిస్ నిర్వహిస్తారు. ఈ పోటీలో గెలుపొందిన 20 మందిని ఎంపిక చేసి ఫైనల్ పోటీలు నిర్వహిస్తారు. ప్రవేశించేందుకు నామమాత్ర ప్రవేశ మొత్తం ఉంటుందని చెప్పారు. కాగా ప్రముఖులు, కళాకారులు రంగస్థలం, టివి, సినీ కళాకారులకు స్థానిక ప్రోత్సాహకులు ఉదయం నుంచి మూడు తపాలుగా రాత్రి వరకు సన్మానాలు సాగిస్తామన్నారు. ఈ పాటల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.6 వేలు నుంచి చివరి బహుమతి రూ.500 వరకు అందిస్తామని నిర్వాహకులు ఎస్.కోటేశ్వరరావు తెలిపారు.

## కొనసాగిన అధికారుల బృందం పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని గోదావరి తీరాన్న ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో రెండో రోజు శనివారం కూడా పొల్యూషన్ బోర్డు అధికారులు పరిశీలించారు. చెన్నై కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ డైరెక్టర్ హెచ్‌డి వరలక్ష్మి నేతృత్వంలో డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న ఆదిత్య కళాశాల, పరిసర నివాసిత ప్రాంతాల్లోని గాలిలో వస్తున్న కాలుష్యాన్ని ప్రత్యేక యంత్రాల ద్వారా పరిశీలించారు. ఆమె వెంట శాస్త్రవేత్త సౌమ్య, సుకృతలు ఉన్నారు. మొత్తం 14 ప్రదేశాల్లోని 54 శాంపిల్స్ సేకరించారు. వాటిలో గోదావరిలోని నీరు, డంపింగ్ యార్డ్ ప్రాంతంలోని మట్టి, చెత్త, నివాసాల్లోని బోరింగ్ నీరు, మట్టి, గాలిలో పొల్యూషన్‌ను ప్రత్యేక యంత్రాల ద్వారా పరీక్షలు చేశారు. అయితే వివరాలను వెల్లడించేందుకు ఆ బృందం సభ్యులు నిరాకరించారు. నివేదికను ఢిల్లీలోని నేషనల్ ట్రిబ్యునల్ కోర్టుకు అందిస్తామని వెల్లడించారు. బృందానికి నేతృత్వం వహిస్తున్న వరలక్ష్మి, స్థానిక మున్సిపల్ అధికారులతో కొన్ని సూచనలు చేశారు. వీటిని పాటించాలని ఆదేశించారు. ఆ తర్వాత బృందం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. మున్సిపాలిటీ శానిటరీ సిబ్బంది చెత్త సేకరణ ఏవిధంగా చేపడుతున్నారనే విషయాన్ని ప్రజల్ని అడిగి తెలుసుకుని, నేరుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ ఇఇ కెవి రావు, ఆర్‌డిఒ దాసిరాజు, కమిషనర్ అంజయ్యలు ఉన్నారు.

## సింపోజియంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో బిఎస్‌సి బయోటెక్నాలజీ విద్యార్థులకు 13, 14వ తేదీలలో పద్మశ్రీ డాక్టర్ బీవీ రాజు డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి సింపోజియంలో ప్రోత్సాహక బహుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. దేశం నలుమూలల నుంచి ఈ సింపోజియంకు విద్యార్థులు పాల్గొన్నారని, చాంబర్స్ విద్యార్థులు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఉపయోగపడే డయాలసిస్ యంత్ర నమూనాను ప్రదర్శించారని, అతి తక్కువ ఖర్చులో ఈ నమూనాని తయారుచేసి, సందర్శకులను ఆకర్షించుకునేలా కాకుండా ఆలోచింపచేసిందని అన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను పలువురు అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహారావు మాట్లాడుతూ తెలివికి సృజనాత్మకత తోడైతే నూతన ఆవిష్కరణలు ఆవిర్భవించగలవన్నారు. బహుమతి పొందిన విద్యార్థులు సిహెచ్.బిందు భార్గవి, డి.రేవా గోల్డ్, ఎస్.దేవి నవ్య, ఎం.అంజలి, బి.లావణ్య, పి.వేదీశ్రీ, పి.సాయి పూర్ణిక, ఎ.శివమహాలక్ష్మి, కె.బిందు వీరిని పుష్పగుచ్ఛంతో అభినందించారు. కళాశాల అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఎబిఎస్ మూర్తి, ఎన్.సీతారామారావు, డి.సిరిచందన, అంజలి పాల్గొన్నారు.



విద్యార్థులను జాతీయ సింపోజియంలో అభినందిస్తున్న పాలకవర్గం

## నేరాలు - ఘోరాలు

### బెల్ట్ షాప్ నిర్వాహకుల అరెస్ట్

**18 మద్యం సీసాలు స్వాధీనం**

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి 18 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు శనివారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు. మండలంలోని దాడులలో తణుకు ఎక్సైజ్ శాఖ, భీమవరం ఇఎస్ టాస్క్‌ఫోర్స్ నిర్వహించిన దాడుల్లో భాగంగా గ్రామానికి చెందిన సంకు సామేలు(53), గుండా బత్తుల శ్రీనివాస్(47) అనే వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ దాడుల్లో తణుకు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.మధుబాబు, ఇఎస్ టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎల్.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు. ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తణుకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ విచారణ కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ విచారణ కోసం సెల్: 83339 88814

# సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

ప్రజాశక్తి - కాళ్ల

ఎన్నికల అధికారులు, సిబ్బంది సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సూచించారు. మండలంలోని సీసలి గ్రామంలో సాగునీటి సంఘాల ఎన్నికల కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ డిఇ సత్యనారాయణమూర్తి, కాళ్ల తహశీల్దార్ జి.సుందర్ సింగ్ పాల్గొన్నారు.



కాళ్ల : మొగళ్ల మాధవరావును సత్కరిస్తున్న గ్రామస్తులు

**పది సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం**

ఆయా గ్రామాల్లో జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల్లో ఈ ఎన్నికలు జరిగాయి. సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. మండలంలో పెదఅమిరం, కోపల్లె, ఎల్ఎన్ పురం, మాలవానితిప్ప, సీసలి, కాళ్ల, కోలనపల్లి, కాళ్లకూరు, కలవపూడి, బొండాడ సాగునీటి సంఘాలకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు పదవులకు ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఈ ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు కాళ్ల తహశీల్దార్ జి.సుందర్ సింగ్ తెలిపారు. కాళ్ల సాగునీటి సంఘం అధ్యక్షులుగా మొగళ్ల మాధవరావు, ఉపాధ్యక్షులుగా యలమంచిలి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బొండాడ సాగునీటి సంఘం అధ్యక్షులుగా మందపాటి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా దాసరి రాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీసలి నీటి సంఘం అధ్యక్షులుగా తోట ఫణిబాబు, ఉపాధ్యక్షులుగా కలిదిండి కృష్ణంరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాళ్లకూరు నీటి సంఘం అధ్యక్షులుగా గోకరాజు శివరామరాజు, ఉపాధ్యక్షులుగా వేగేశ్న వెంకట సూర్య భగవాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కలవపూడి నీటి సంఘం అధ్యక్షులు మంతెన గోపాలకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లక్ష్మీ నరసింహపురం నీటి సంఘం అధ్యక్షులు అల్లూరి దొరయ్య చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాలవానితిప్ప నీటి సంఘం అధ్యక్షులుగా మంతెన సూర్యనారాయణ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోపల్లె నీటి సంఘం అధ్యక్షులుగా కొత్తపల్లి రాధాకృష్ణ మూర్తి రాజు, ఉపాధ్యక్షులుగా యలమల రాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోలనపల్లి నీటి సంఘం అధ్యక్షులుగా గోకరాజు శ్రీనివాసరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెదఅమిరం నీటి సంఘం అధ్యక్షులుగా కోరారమా, ఉపాధ్యక్షులుగా ఉద్దరాజు ఆంజనేయరాజులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజవర్గ జనసేన ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్నికైన వారిని అభినందించిన వారిలో ఉన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల అధికారులు, పలు గ్రామాల విఆర్ఒలు పాల్గొన్నారు.

**గణపవరం :** మండలంలో ఉన్న అర్ధవరం, కొమ్మర, కాశిపాడు, మొయ్యేరు సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు గణపవరం తహశీల్దార్ వైవి అప్పారావు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు చెప్పారు. అర్ధవరం సాగునీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అడ్డాడ నాగరాజు, ముంగర శ్రీనివాసు, కాశిపాడు నీటి సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దాట్ల పాండురంగ వేణుగోపాల రామకృష్ణంరాజు, తెర్లి శ్రీరామూర్తి మొయ్యేరు నీటిసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దండు వెంకట రామ చంద్రరాజు, ఈదర వెంకట్రావు, కొమ్మర నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా మద్దాల రాంబాబు, నండూరి రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. నాలుగు సంఘాలకు చెందిన టిసి నెంబర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు.

**పెనుగొండ :** పెనుగొండ గ్రామపంచాయతీ ఏరియాలోని చెరుకువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల అధ్యక్షులుగా జవ్వాది పెర్రాజు, ఉపాధ్యక్షులుగా గిరి నాగరాజు ఎన్నుకోబడ్డారు. టిసిలుగా సోడిపిండి సత్యనారాయణ, కునుకు శ్రీనివాస్, కొత్తాడ నరసింహారావు, తోట గోవిందరాజు, నల్లమిల్లి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, కోసూరి వెంకట రామారావు, వెలగల నాగిరెడ్డి, పిల్లి శ్రీనివాసరావు, కడలి సూర్యనారాయణ, పూతినీడి సత్యనారాయణ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నక్కా శ్యామలా సోనీ శాస్త్రి, తహశీల్దార్ జి.అనిత కుమారి, ఎంపిడిఒ పి.సూర్యనారాయణ మూర్తి, ఇరిగేషన్ ఎఇ గుబ్బల జయశంకర్, కూటమి నాయకులు కటికరెడ్డి నానాజీ, గుర్రాల సూరిబాబు, చిన్నం చిన్ని, సభ్యులు పాల్గొన్నారు.

**ఆచంట :** మండలంలోని నీటి తీరువా సంఘాల కార్యవర్గాల ఎంపిక లాంఛనంగా ముగిసింది. ఈ ఎన్నికల నుంచి వైసిపి తప్పుకోవడంతో ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికల ప్రక్రియకు ముందు కూటమి సభ్యులు చర్చించుకుని ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్నారు. ఎన్నికల అధికారిగా తహశీల్దార్ జి.కనకరాజు వ్యవహరించారు. ఆచంట 1 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా తమ్మినీడి రామకృష్ణ వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా గుబ్బల సాయిబాబా, సభ్యులుగా బొప్పన సత్యనారాయణ, నెక్కంటి బాలమురళీకృష్ణ, మానేపల్లి నాగేశ్వరరావు, కేత నాగసుందర్రావు, పెచ్చెట్టి శ్రీమన్నారాయణ, కనపాల పెద్దిరాజు, వెలిశెట్టి సూర్య ప్రభాకర్ రావు, కట్టా దుర్గాప్రసాద్, దొమ్మేటి జనార్ధన్ రావు, గుబ్బల నరసింహారావు ఎన్నికయ్యారు.

ఆచంట-2 సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గుబ్బల కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షులుగా తమ్మినీడి లీల మాధవ నాగేశ్వరరావు, సభ్యులుగా వేంద్ర లక్ష్మీనారాయణ, మానేపల్లి వెంకటరమణ, సజ్జ సోమశేఖర్ వెంకటరమణమూర్తి, కడలి నాగరాజు, కేతా ముత్యాలరావు, బాలం నాగేశ్వరరావు, మన్నె వెంకట సత్యనారాయణ, బలుసు వీర వెంకట సత్యనారాయణ, విత్తనాల అప్పారావు, ఆకుమర్తి గనిరాజు, కొడమంచిలి నీటి సంఘం అధ్యక్షునిగా నెక్కంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా గాజులపాటి వెంకటరత్నం, సభ్యులుగా నెక్కంటి వెంకటేశ్వరరావు, పొదలాడ సూరిబాబు, కాజా సర్వేశ్వరరావు, ఎల్లమెల్లి వీర శ్రీనివాసరావు, ఎర్రింకి తాతారావు, బోణం చిరంజీవి, శీలం వెంకట సత్యనారాయణ, హరి సత్యనారాయణమూర్తి, శీలం కుమార్ స్వామి, కేతారంగారావు, కరుగోరుమిల్లి నీటి సంఘం అధ్యక్షునిగా కడలి నాగ మునీంద్ర రావు, ఉపాధ్యక్షులుగా బండి వెంకటేశ్వరరావు, సభ్యులుగా ఆదిమూల వెంకటేశ్వరరావు, వర్రి నాగేశ్వరరావు, పాలూరి నాగేశ్వరరావు, కుంపట్ల రామాంజనేయ, దొమ్మేటి యోగానంద ప్రసాద్, సలాది గంగాధర్ రావు, రావి ప్రభాకర్ రావు, బోడపాటి నాగేశ్వరరావు, చిట్టూరి లలిత, ఏడిద గంగాధర్ రావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**వీరవాసరం :** మండలంలో నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి. శనివారం ఆయా నీటి సంఘాల పరిధిలోని ఎన్నికల అధికారుల సమక్షంలో జరిగిన కమిటీల ఎన్నికల్లో వీరవాసరం గవిరెడ్డి చిన్నారావు, కొనితివాడ మల్ల శ్రీరామ్మూర్తి, మత్స్యపురి ఆకుల లీలా కృష, తోలేరు యిర్రింకి బలరామమూర్తి, రాయకుదురు తోట ఆదినారాయణలను నీటి సంఘాల అధ్యక్షులుగా ఆయా ప్రాంతాల రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఆకివీడు :** మండలంలో ఆరు సాగునీటి సంఘాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని సంఘాల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. సభ్యులు ఎన్నికైన అనంతరం అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎంపిక పూర్తయింది. పెదకాపవరం నీటి సంఘానికి అధ్యక్షులుగా పర్వతాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కమ్మెల నాగ జంగం శెట్టి ఎన్నికయ్యారు. కోళ్లపర్రు సంఘ అధ్యక్షుడుగా గొడవర్తి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా బండారు ప్రభాకరరావు, ఆకివీడు సంఘ అధ్యక్షులుగా మోటుపల్లి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా సీర్ల వెంకట గోవిందరావు, కుప్పనపూడి సంఘ అధ్యక్షులుగా నంద్యాల శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులుగా ముదునూరి వెంకట సూర్య నాగమణి, సిద్దాపురం సంఘ అధ్యక్షులుగా దాట్ల రామరాజు, ఉపాధ్యక్షులుగా దుంపల జనార్ధనరావు, అయిభీమవరం నీటి సంఘ అధ్యక్షులుగా మంతెన వేణుగోపాల రాజు, ఉపాధ్యక్షులుగా రంభశివలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహశీల్దార్ నండూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

**తణుకు :** సాగునీటి సంఘం ఎన్నికల్లో ఆరిమిల్లి రాధాకృష్ణ బలపరిచిన ఎన్‌డిఎ కూటమి తరపున పోటీలో నిలబడిన 148 మంది(టిడిపి 107, జనసేన 33, బిజెపి 8) ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 మంది ప్రెసిడెంటు అభ్యర్థులు, 14 మంది వైస్ ప్రెసిడెంటు అభ్యర్థులు, 122 మంది సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ రాధాకృష్ణ శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయం సాధించిన వారు తమ తమ పరిధిలోని సాగునీటి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేయాలన్నారు.

**నరసాపురం :** మండలంలోని రుస్తుంబాద, వేములదీవి, నరసాపురం, కొప్పర్రు సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. నాలుగు సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాలు. తొలుత రుస్తుంబాద ఎన్నికకు పోటీ తప్పదని భావించారు. ఈ సంఘం అధ్యక్ష పదవి కోసం నరసాపురం మాజీ వైస్ ఎంపిపి అందే రామకృష్ణ, లిఖితపూడి మాజీ సర్పంచి లంకలపల్లి నాగేశ్వరరావులు పోటీపడ్డారు. కూటమి నాయకులు జోక్యం చేసుకుని రాజీ చేయడంతో రామకృష్ణ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా తణుకుల కెనడీలు ఎన్నికయ్యారు. కొప్పర్రు నీటి సంఘం అధ్యక్షులుగా కత్తుల శ్రీనివాస్, ఉపాధ్యకులుగా వట్టిప్రోలు రంగారావు, వేములదీవి సంఘ అధ్యక్షులుగా మాజీ సర్పంచి అడ్డాల శ్రీను, ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి విశ్వేశ్వరరావు, నరసాపురం సంఘంకు పెదపాటి శాంతరాజు, ఉపాధ్యక్షులుగా బి.సత్యకనకరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు విప్ నాయకర్, కాపు కార్పోరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు, ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొవ్వలి నాయుడులు మర్యాద పూర్వకంగా కలిశారు.

**ఉండి :** మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఎన్నికల అధికారి రత్నకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉండి, మహదేవపట్నం, చిలుకూరు, కోలమూరు, ఆరేడు, పాందువ్వ, యండగండి నీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఉండి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా మంతెన సాయిలచ్చిరాజు, ఉపాధ్యక్షునిగా గుత్తుల సత్యనారాయణ, కోలమూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా యర్రా వెంకట సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షునిగా పేరిచర్ల రామరాజు, ఆరేడు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా తాడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షునిగా కొలనువాడ పద్మరాజు, పాందువ్వ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా మంతెన విశ్వనాథరాజు, ఉపాధ్యక్షునిగా బండారు సాయికుమార్, యండగండి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా రుద్రరాజు త్రినాథ రాజు, ఉపాధ్యక్షునిగా ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు, చిలుకూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా వేగేశ్న వెంకట సత్యనారాయణ రాజు, ఉపాధ్యక్షునిగా గుత్తుల భాస్కరరావు, మహాదేవపట్నం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షునిగా కునాధరాజు మురళీకృష్ణంరాజు, ఉపాధ్యక్షునిగా కోడు విగ్నేశ్వర రావులను ఆయా సంఘాల టిసిలు ఎన్నుకున్నట్లు రత్నకుమార్ వివరించారు.

కాళ్ల : బొండాడ సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మందపాటి కృష్ణమూర్తికి పత్రం అందజేస్తున్న అధికారులు

**పాలకొల్లు రూరల్ :** మండలంలోని నీటి సంఘాల ఎన్నికలు అన్నీ ఏకగ్రీవం అయ్యాయని తహశీల్దార్ దుర్గా కిషోర్ తెలియజేశారు. దిగమర్రు సాగునీటి సంఘ అధ్యక్షులుగా మాత రత్నరాజు, ఉపాధ్యక్షులుగా పరువు సత్యనారాయణ, శివదేవుని చిక్కాల సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఇంటి శ్రీరాముడు, ఉపాధ్యక్షులుగా ఎల్లపు చంద్రశేఖర రావు, పాలకొల్లు సాగునీటి సంఘ అధ్యక్షులుగా తానంకి వెంకట కృష్ణారావు, ఉపాధ్యక్షులుగా పంచగళ్ల సీమోన్, లంకలకోడేరు సాగునీటి సంఘం అధ్యక్షులుగా గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఉపాధ్యక్షులుగా వాసా కోటేశ్వరరావు, వెలివెల సాగునీటి సంఘ అధ్యక్షులుగా పులకడం వీరరాఘవులు, ఉపాధ్యక్షులుగా కండిబోయిన నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**మొగల్తూరు :** మండలంలోని మొగల్తూరు రామన్నపాలెం నీటి సంఘం ఎన్నికలు శనివారం నిర్వహించారు. మొగల్తూరు నీటి సంఘం అధ్యక్షునిగా కడలి వీర మోహన్ రావు, ఉపాధ్యక్షునిగా ముక్కు పుల్లయ్య, రామన్నపాలెం నీటి సంఘం అధ్యక్షునిగా గుబ్బల మర్రాజును సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, నాయకులు పాల రాంబాబు, దేశంశెట్టి శీను, మేండు రాజేష్, దుసనపూడి దొరబాబు, గుడాల చింతన్న, తహశీల్దార్ కె.రాజ కిషోర్, ఎంపిడిఒ సిహెచ్.త్రిశూలపాని అభినందించారు.

**మొగల్తూరు : ఎన్నికలను బహిష్కరించిన రైతులు**

మండలంలోని జగన్నాధపురం కాళీపట్నం నీటి సంఘాల ఎన్నికలను రైతులు బహిష్కరించారు. అనుభవ దారులకు నీటి సంఘాల ఎన్నికలలో ఓటు హక్కు కల్పించలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు ఎన్నికలను బహిష్కరించారు.

**పాలకోడేరు :** మండల పరిధిలోని నాలుగు సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. నాలుగు చోట్ల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగాయి. పాలకోడేరు సంఘం అధ్యక్షుడుగా సీనియర్ టిడిపి నాయకులు కొత్తపల్లి ఏడుకొండలరాజు, ఉపాధ్యక్షుడుగా కఠారి నవీన్(కుముదవల్లి), మోగల్లు అధ్యక్షుడు కొత్తపల్లి సత్యవెంకట సూర్యనారాయణరాజు(బాబు), ఉపాధ్యక్షుడుగా బొక్క రామకృష్ణ(లక్ష్మినారాయణపురం), శృంగవృక్షం అధ్యక్షుడుగా సిహెచ్.కృష్ణవేణి(బేతపూడి), ఉపాధ్యక్షుడుగా సిహెచ్.వెంకటకృష్ణారావు(తుందుర్రు), ఆరవల్లి నీటి సంఘం అధ్యక్షుడుగా గాదిరాజు శ్రీనివాసరాజు(కోరుకొల్లు), ఉపాధ్యక్షుడుగా వెలగల శివరామకృష్ణరెడ్డి(ఆరవల్లి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాలకోడేరు, మోగల్లు, శృంగవృక్షం ఉన్నత పాఠశాలలో జరిగిన ఎన్నికలకు ఇఒపిఆర్‌డి రామప్రసాద్, ఎంపిడిఒ వి.రెడ్డియ్య, వ్యవసాయాధికారి వి.నారాయణరావు రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరించారు.

**భీమవరం :** జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లాలో వెస్ట్రన్ డెల్టా మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన 1,260 ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 1,216 ప్రాదేశిక నియోజకవర్గం మాత్రమే ఎన్నికలు పూర్తి అయ్యాయని, ఇంకా 44 ప్రాదేశిక నియోజవర్గాలకు ఎన్నికలు జరగాల్సి ఉందన్నారు. 112 నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపిక జరగాల్సి ఉండగా 110 నీటి సంఘాలకు అధ్యక్షులు, 109 నీటి సంఘాలకు ఉపాధ్యక్షులు ఎంపిక పూర్తయిందన్నారు. ఇంకా రెండు నీటి సంఘాలైన మొగల్తూరు మండలం కాళీపట్నం, మచ్చగడ నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంపిక జరగాల్సి ఉండగా, దిరుసుమర్రు నీటి సంఘానికి ఉపాధ్యక్ష పదవికి ఎంపిక జరగాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు.

**ఏడు టిసి సభ్యులకు ఎన్నికలు జరగలేదు**

**కాళ్ల:** మండలంలో ఉన్న పెదఅమిరం, కోపల్లె, ఎల్ఎన్ పురం, మాలవానితిప్ప, సీసలి, కాళ్ల, కోలనపల్లి, కాళ్లకూరు, కలవపూడి, బొండాడ సాగునీటి సంఘాలకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు పదవులకు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు కాళ్ల తహశీల్దార్ జి.సుందర్ సింగ్ శనివారం తెలిపారు. మండలంలో 10 నీటి సంఘాలు ఉండగా పది సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఈ సంఘాలకు సభ్యులు 120 మందికి గాను 113 మంది టిసి నెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన చెప్పారు. పెదఅమిరం నీటి సంఘంలో 4వ టిసి, కోపల్లె నీటి సంఘంలో రెండవ టిసి, బొండాడ నీటి సంఘంలో 11, 12వ టిసి, కలవపూడి నీటి సంఘంలో 1, 4వ టిసి, సీసలి నీటి సంఘంలో 8వ టిసి సభ్యులకు పోటీ చేసేందుకు రైతులు ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఎన్నిక జరగలేదని తహశీల్దార్ జి.సుందర్ సింగ్ వివరించారు.

## సాగునీటి రంగంలో రైతులకు ప్రాధాన్యత

**జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రజాశక్తి - పాలకొల్లు

చంద్రబాబు పాలనలో సాగునీటి రంగంలో రైతులకు భాగస్వామ్యం, ప్రాధాన్యత కల్పించేలా సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. సాగునీటి సంఘాల ఎన్నికలు అనంతరం ఆయన శనివారం లాకుల వద్ద మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి రైతుల భూములకు రక్షణ కల్పించారని చెప్పారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఎన్నికైన సాగునీటి సంఘాలను రద్దుచేసి, సాగునీటి వ్యవస్థ విధ్వంసం చేశాడని చెప్పారు. సాగునీటి సంఘాల ఎన్నికలలో వైసిపికి పోటీ చేసే వారే కాదని, పోటీ చేస్తే వారిని బలపర్చే రైతులు కూడా లేరని అన్నారు. శాసనసభ ఎన్నికలలో కూటమి 93 శాతంతో విజయం సాధిస్తే, నేడు సాగునీటి సంఘాల ఎన్నికల్లో మొత్తంగా రైతులు ఏకపక్షంగా కూటమి వైపు నిలిచారని అన్నారు. ఈరోజు 6049 సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, డైరెక్టర్లు ఎన్నికయ్యారని చెప్పారు. శనివారం ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు 17వ తేదీ డిసి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారని చెప్పారు. కూటమి ప్రభుత్వం లష్కర్లను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**రైల్వే స్టేషన్ వద్ద అవగాహనా కార్యక్రమంలో**

**ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠరెడ్డి**

**తణుకు :** గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వాడకం వల్ల ఆరోగ్యం క్షీణిస్తుందని తణుకు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠరెడ్డి అన్నారు. శనివారం గంజాయికి వ్యతిరేకంగా తణుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తణుకు రైల్వే స్టేషన్ వద్ద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి సేవించడం వల్ల కలిగే అనర్థాలు వివరిస్తూ వాటి వల్ల ప్రజల ఆరోగ్యం, సమాజానికి కలిగే నష్టాలు వివరించారు. గంజాయి, డ్రగ్స్ వ్యసనం ఏవిధంగా అలవాటుపడుతుంది, వాటి నుంచి ఎలా బయటపడాలి, ఏమి చేయాలో అవగాహన కలిగించారు. ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. గంజాయి, డ్రగ్స్ రహిత తణుకు దిశగా ప్రజల నుంచి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తణుకు ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.మధుబాబు, హెడ్ కానిస్టేబుల్స్ కె.శ్రీనివాస్, ఎన్.అప్పలస్వామి, శ్రీమన్నారాయణ, కానిస్టేబుల్ కె.నాగరాజు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఇఒ

## బండి ముత్యాలమ్మ ఆలయ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మొగల్తూరు

బండి ముత్యాలమ్మ ఆలయ కార్యాలయాన్ని శనివారం ఆలయ కార్యనిర్వాహణాధికారి మోకా అరుణ్ కుమార్ ప్రారంభించారు. సుమారు రూ.4 లక్షల అంచనాతో దేవాలయాల నిధుల నుంచి కార్యాలయాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కడలి మాణిక్యాలరావు, సర్పంచి అడ్డాల సూరిబాబు, పాలకవర్గ సభ్యులు, ఆలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# విస్సాకోడేరు గ్రామ ప్రతిష్టతను దిగజారిస్తే ఊరుకోం

**రాంబాబు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం**

**గ్రామసభలో విస్సాకోడేరు గ్రామస్తుల ఆగ్రహం**

**న్యాయ పోరాటం చేస్తా : సర్పంచి బొల్ల శ్రీనివాస్**

ప్రజాశక్తి - పాలకోడేరు

విస్సాకోడేరు గ్రామ ప్రతిష్టతను దిగజారిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని, ప్రశాంతతకు నిలయంగా ఉన్న గ్రామంలో అల్లర్లు సృష్టిస్తే సహించేది లేదని విస్సాకోడేరు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని సేకరించి, దీనిని అడ్డం పెట్టుకుని నిడమర్రు గ్రామానికి చెందిన సంకెళ్ల రాంబాబు గ్రామ సర్పంచి బొల్ల శ్రీనివాస్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని స్పష్టం చేశారు. స్థానిక శివాలయం సమీపాన శనివారం ఏర్పాటు చేసిన గ్రామసభలో గత రెండు నెలల నుంచి సంకెళ్ల రాంబాబు చేస్తున్న ఆరోపణలను గ్రామస్తులు ఖండించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గాదం నానాజీ, డాక్టర్ పి.స్వర్ణలత, బొల్లం వెంకటేశ్వరరావు, కుసమే ప్రసాద్, సురేష్, కురస శ్రీను, ప్రమీలారాణి, బైరెడ్డి శ్రీను మాట్లాడుతూ సర్పంచి బొల్లా శ్రీనివాస్ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. గ్రామస్తులుగా తమకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి అనేక సేవలు అందిస్తున్నారని చెప్పారు. గతంలో పనిచేసిన సర్పంచులు కూడా ఈ విధంగానే ముందుకు సాగారని గుర్తు చేశారు. ఎప్పుడూ లేనంతగా గ్రామం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దీనికి తన పూర్తి సహాయ సహకారం అందిస్తున్న సర్పంచి బొల్లా శ్రీనివాస్‌పై అవినీతి ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. సంకెళ్ల రాంబాబు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని గ్రామసభలో ముక్తకంఠంగా ఖండించారు.

ఆరోపణలకు ఆధారాలు చూపిస్తున్న పంచాయతీ పాలకవర్గం సభ్యులు

ఆరోపణలు చేస్తున్న రాంబాబు ఆధారాలు చూపించి బహిరంగ విచారణకు రావాలని డిమాండ్ చేశారు. విస్సాకోడేరు గ్రామంపైగాని సర్పంచి బొల్ల శ్రీనివాస్‌పైగాని ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి తప్పుడు రాతలు రాసి, గౌరవానికి భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సంకెళ్ల రాంబాబు ఆగడాలను అరికట్టి, తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచి బొల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా గ్రామానికి, గ్రామస్తులకు అన్ని విధాల సేవలందిస్తున్న తనపై అవినీతి ఆరోపణలు రావడం ఎంతో బాధగా ఉందన్నారు. పంచాయతీకి సంబంధించిన లావాదేవీలన్నీ డిజిటలైజేషన్ చేశానని, గ్రామంలో ఎవరైనా వచ్చి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవచ్చు అన్నారు. సిమెంట్ రోడ్లు, పైప్లైన్ ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, తాగునీటి పథకాలు, పారిశుధ్య నిర్మాణంలో మెరుగైన గ్రామంగా తీర్చిదిద్ది ఇలా గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశానన్నారు. గ్రామాన్ని ఎన్ని విధాలుగా అభివృద్ధి చేశానో, అన్ని ఆధారాలు, సాక్షాలతో నిరూపణకు సిద్ధంగా ఉన్నానన్నారు. తన వ్యక్తిగత పరువు, ప్రతిష్టలకు భంగం కలిగిస్తే న్యాయపోరాటం చేస్తానని చెప్పారు. శృంగవృక్షం గ్రామ సర్పంచి జంగం సూరిబాబు మాట్లాడుతూ దళిత సర్పంచి అయిన తనపై కూడా సంకెళ్ల రాంబాబు అనే వ్యక్తి ఎన్నో అవినీతి ఆరోపణలు చేశారని చెప్పారు. ప్రసార మాధ్యమాల్లో తన ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి, మానసికంగా హింసిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు కుటుంబాలు ఉన్నాయని, సమాజంలో గౌరవ మర్యాదలు ఉన్నాయని, వీటన్నిటికీ భంగం కలిగించే విధంగా రాంబాబు వ్యవహరించడం దుర్మార్గమని విమర్శించారు. ఈ గ్రామసభలో గొరుగునమడి, వెంద్ర, పాలకోడేరు, సర్పంచ్లు గొట్టుముక్కల వెంకట శివరామరాజు(శివాజీ రాజు), ఇంజేటి మరియమ్మ, లక్ష్మీపతి, కడలి నాగేశ్వరి వీరబాబు, మాజీ సర్పంచి చేలబోయిన పాపారావు, ఉప సర్పంచి కందుల నాగరాజు, ఎంపిటిసిలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, వార్డ్ మెంబర్లు సత్యనారాయణ, బాలాజీ, చంద్రబాబు, చందు, అంజి, కె.శ్రీను, ఏడుకొండలు, వీరన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ప్రకటన**

**మహారాజశ్రీ తణుకు సీనియరు సివిలు జడ్జి వారి కోర్టులో**

**H.M.O.P.3/2024**

Between:
గంటా సాయి ...పిటిషనరు
మరియు
గంటా సత్యనారాయణ ...రెస్పాండెంటు
To.
గంటా సత్యనారాయణ, S/o.పెంటయ్య,
D.No.14-1-2, C/o.ద్వారపురెడ్డి వెంకట్రావు,
వెలమపేట, పెంటపాడు, పెంటపాడు మండలం, ప.గో.జిల్లా.

ఈ నెంబరు గ్రంథములో శ్రీకోర్టు వారు ఎన్నిపర్యాయములు నోటీసులు ఇచ్చియున్నప్పటికీ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచ్చున్నందున శ్రీకోర్టు వారు Substitute Service ద్వారా అనగా పేపరు ప్రకటన ద్వారా ది.27-12-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు కోర్టులో హాజరు అయినను లేక మీరు ప్లీడరు గారి ద్వారా కాని హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపర్చుకొనవలెను. లేనియెడల పరోక్షముగా తీర్పు చెప్పబడును.

//కోర్టు ఆర్డరు//

M.Suvarna Raju
Bandaru Srinivasa Prasad
Advocates, Tanuku.
Cell: 9848499470, 7780107055